

ఆల్‌టైమ్ కనిష్ఠానికి రూపాయి
83.38 వద్ద ముగిసిన కరెన్సీ
-లోపలి పేజీలో..


మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA





మంగళవారం TUESDAY 21.11.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+14+16/12 Pages: 14 +14+16/12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 166 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


నవమి

మంగళవారం, సూర్యోదయం: 6-24, సూర్యాస్తమయం: 5-39. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు కార్తిక మాసం శుక్ల పక్షం తిథి: నవమి రాత్రి 1-10 వరకు. నక్షత్రం: శతభిషం రాత్రి 8-01 వరకు. వర్జ్యం: రాత్రి 2-04 నుంచి రాత్రి 3-34 వరకు. రాహుకాలం: పగలు 2-50 నుంచి సాయంత్రం 4-14 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-39 నుంచి ఉదయం 9-24 వరకు, పునర్ దుర్ముహూర్తం: ఉదయం 10-45 నుంచి ఉదయం 11-36 వరకు. అమృతకాలం: పగలు 1-14 నుంచి పగలు 2-45 వరకు.

• దండు కదిలిన నల్లగొండ






# కాంగ్రెస్‌ది భూమాతనా.. భూ మేతనా?

## ధరణిని తీసేస్తమంటున్నది దోసుకుతినడానికే..

- కాంగ్రెస్‌ను నమ్మితే డిజిటల్ రికార్డులు మాయం
- రాత పుస్తకాలు మళ్లీ తెచ్చి భూములు మింగుతరు
- అనుభవదారు కాలమ్‌తో అన్నదాతలు ఆగమవుడే
- లంచమిస్తే రాత్రికిరాత్రే హక్కుదార్ల పేర్లూ గాయబ్
- ఇందిరమ్మ రాజ్యమంటే మళ్లీ బజార్లపడుడే
- బలిసినోడు బలిసిండు.. లేనోడు లేకనే ఉన్నడు
- అనాలోచితంగా ఉంటే ఓటే మనల్ని కాటేస్తది!
- ప్రజాఆశీర్వాద సభల్లో ముఖ్యమంత్రి కేసీఆర్

## ఆటోలకు ఫిట్‌నెస్ చార్జీలు రద్దు

- ఆటో కార్మికుల పర్మిట్ ఫీజులూ మాఫీ చేస్తాం..
- రాష్ట్రంలో 4.5 లక్షల మందికి తొలగనున్న భారం
- గవర్నర్ కారణంగానే ఆర్టీసీ బిల్లులో జాప్యం
- గెలువంగనే కార్మికుల రెగ్యులరైజేషన్ పూర్తి
- పేదలందరికీ ఇండ్లు.. మా తదుపరి టాస్క్
- 100శాతం రైతురుణాల మాఫీ: సీఎం కేసీఆర్

*ఎవరుంటే మంచిది? ఆలోచించాలె. రైతుల సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ పార్టీ అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నది. నీటితీరువాను రద్దు చేసినం. 24 గంటల కరెంటు ఉచితంగా ఇస్తున్నం. రైతుబంధు ఇస్తున్నం. అదృష్టం బాగాలేక రైతు చనిపోతే బీమా ఇస్తున్నం. 7,500 కొనుగోలు కేంద్రాలుపెట్టి ప్రతి ధాన్యం గింజనూ కొంటున్నం. ఇవన్నీ మీ కండ్లముందే జరుగుతున్నయి. కానీ కాంగ్రెస్ పార్టీ 50 ఏండ్ల పాలనలో కనీసం మంచినీళ్లకూడా ఇయ్యలే. అందుకే అధికారంలో ఎవరుంటే మంచిదో ప్రజలే ఆలోచించి ఓటెయ్యాలె.*

-సీఎం కేసీఆర్

› 2

## కాంగ్రెస్‌లో సీఎంల లొల్లి

సీఎం అంటూ తన సభల్లో నినాదాలు చేయించాలని అభ్యర్థులకు రేవంత్ హుకుం

అధిష్ఠానానికి నేతల ఫిర్యాదు

ఒంటరిగా వచ్చి.. నేనే బుడంకాయ్ అంటే ఎవడు పట్టించుకుంటాడు: రేణుక

20 మందికి మేమే ఫండింగ్ చేస్తున్నాం: కోమటిరెడ్డి › 10

## చంద్రబాబుకు బెయిల్

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఏపీ హైకోర్టు మంజూరు

-లోపలి పేజీలో..

## జడ్జీల బదిలీకి కేంద్రం నో!

నలుగురు గుజరాత్ హైకోర్టు జడ్జీల బదిలీకి ఆమోదం తెలుపని మోదీ సర్కార్ › 11

ఆగ్రహం వ్యక్తంచేసిన సుప్రీం

‘పిక్ అండ్ చూజ్’ విధానం ఆమోదనీయం కాదని వ్యాఖ్య


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

Eggs Retail Rate ₹ 68 per dozen

| Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- |
| 82 | 151 |
| **Retail Live Bird kg** | **Skin Less kg** |
| 104 | 172 |

Conditions Apply.

Issued in the interest of consumers




**గజ్జెకట్టి దుంకిన గజ్వేల్** ‖ ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీచేస్తున్న గజ్వేల్‌లో జనం బీఆర్‌ఎస్‌కు మద్దతుగా నిలుస్తున్నారు. సోమవారం మంత్రి హరీశ్‌రావు నిర్వహించిన రోడ్‌షోకు పెద్దఎత్తున ప్రజలు హాజరయ్యారు. ‘సారుకే జై.. కారుకే సై’ అంటూ నినాదాలతో హోరెత్తించారు. › 7

## కాంగ్రెస్‌తో మళ్లీ పాత కాలమ్

- కౌలుదారుల కాలమ్‌తో కొత్త కొర్రీలు
- మరోసారి రాత పుస్తకాలు వచ్చే ప్రమాదం
- వాటి నిర్వహణ కోసం మళ్లీ కొత్త వ్యవస్థ
- మార్పు, చేర్పుల అధికారం అధికారుల చేతికి
- మరోసారి వీఆర్వోలు రంగప్రవేశం చేస్తరు
- రాత్రికి రాత్రే యజమానిగా కౌలుదారు › 4
- పట్టా మారింది కూడా రైతులకు తెలియదు
- భూవివాదాలతో కోర్టుల చుట్టూ తిరుగుడే

**రైతుబతుకు ఆగమే**



రైతు మెడపై రెండు కత్తులు పెట్టింది కాంగ్రెస్. ధరణి ఎత్తివేసి డిజిటల్ భూ రికార్డులను తిరిగి పాతపద్ధతిలోకి మారుస్తానని ప్రకటించింది. కౌలుదారుల కాలమ్‌ను చేర్చి రైతుకూ, అనుభవదారుకూ మధ్య పేచీ పెట్టనున్నది. మరోవైపు 10హెచ్‌పీ మోటర్లతో సాగుదారుల నెత్తిన మోయలేనంత భారం మోపనున్నది.

## 10 హెచ్‌పీ అంటే రైతు నెత్తిన ‘చెయ్యే’

**రాష్ట్ర రైతాంగంపై 30 వేల కోట్ల భారం**

- ఒక్కో 10 హెచ్‌పీ మోటారు పంప్, పైపులు, వైర్లు, స్టార్టర్‌లకు సగటున రూ.లక్షకు పైగా ఖర్చు
- అదనంగా అన్నదాతపైనే మెకానిక్, కూలీల ఖర్చు
- 28 లక్షలమంది నెత్తిన 10 హెచ్‌పీ పిడుగు › 4
- రైతుల్ని ఆర్థికంగా దెబ్బతీసేందుకు కాంగ్రెస్ కుట్ర
- మోటరు మార్చినా దిగుబడిలో తేడా సున్నా

## కాంగ్రెస్ పందేరం ప్రీలాంచ్ బేరం

- గెలిస్తే, హైదరాబాద్‌లోని భూములను పంచుతామంటూ ఎర
- తెలంగాణ ఎన్నికలకు కర్ణాటక కాంగ్రెస్ భారీ నిధుల సమీకరణ
- కొద్దిరోజుల కిందటే బెంగళూరు కార్పొరేటర్ల ఇండ్లలో కోట్ల కట్టలు
- తెలంగాణ ఎన్నికల కోసమే: మాజీ డిప్యూటీ సీఎం అశ్వత్ నారాయణ్
- తెలంగాణ గడ్డ మీదకు కన్నడ కాంగ్రెస్ దండు.. ఏఐసీసీ భారీ స్కెచ్
- ఎన్నికల్లో క్లస్టర్ ఇన్‌చార్జీలుగా ఏకంగా పది మంది కర్ణాటక మంత్రులు
- కాంగ్రెస్‌కు ఓటేస్తే, హైదరాబాద్ భూములన్నీ ఆ రాష్ట్ర నేతలకే!



### కోట్ల కట్టల కథ ఇది!

ఇటీవలి ఐటీ సోదాల్లో కర్ణాటక కాంగ్రెస్ నేతల ఇండ్లల్లో దొరికిన మొత్తం **90 కోట్లు**

తెలంగాణకు ఇప్పటికే చేరినట్టుగా అంచనా వేస్తున్న సొమ్ము **1,000 కోట్లు**

హైదరాబాద్ భూములను ఎరవేస్తూ ఒక్కొక్కరి దగ్గర కాంగ్రెస్ కనిష్ఠంగా సేకరించినట్టుగా చెప్తున్న మొత్తం **50 కోట్లు** › 7

*ఇప్పుడు నువ్ గిన్ని పైసలు పెట్టు.. రిజల్ట్ రాగానే నాలుగైదు రెట్లు కండ్లజూస్తవ్! ఇదేదో.. క్రికెట్ బెట్టింగ్ అనుకుంటున్రా??కానేకాదు..!*

తెలంగాణ ఆత్మగౌరవంపై, 400 ఏండ్ల ఘనచరిత్ర కలిగిన మన హైదరాబాద్‌పై బెట్టింగ్! మన భూములను ఎరగా చూపించి కర్ణాటకలో కాంగ్రెస్ సమీకరించిన డబ్బుకట్టల నీచ రాజకీయమిది. ఇప్పటివరకూ రియల్, నిర్మాణ రంగాల్లో మాత్రమే కనిపించిన ప్రీలాంచ్ వ్యాపారం.. రాజకీయాల్లోకి తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతున్నది. అంతటితో ఆగిందా?? పచ్చనిపంటపై మిడుతల దండు దాడిచేసినట్టు.. తెలంగాణమీద కర్ణాటక మంత్రులు, ఎమ్మెల్యేల దండుయాత్ర మొదలైంది. ఆదమరిచామో.. బంగారంలాంటి మన భూములు కాంగ్రెస్ కబంధహస్తాల్లోకి పోవడం ఖాయం. జర భద్రం!!